## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/42/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 29.05.2021 (శనివారం) నుండి 02.06.2021 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36-43 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-30 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35-43 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:** రాబోవు ఐదు రోజులలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాబోవు ఐదు రోజులలో ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నందున, రైతులు
  - కోసిన పంటలను తార్పలిన్ తో కప్పి భద్రపర్చుకోవాలి.
  - కోసిన పంటల దిగుబడులను మార్కెట్ కి తరలించడం వాయిదా వేసుకోవాలి.
- గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో అక్కడక్కడ కురుస్తున్న వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార పంటలైన ప్రత్తి, జొన్న, మొక్కజొన్న, ఆముదం, వేరుశనగ, కంది, పెసర మొదలగు పంటలను విత్తుకోకూడదు. పంటలు విత్తుకోడానికి దుక్కులు చేసుకోవాలి.
- వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.
- క్రొత్త పండ్ల తోటలు పెట్టడానికి గుంతలు త్రవ్వుకోవాలి.

### కూరగాయలు:

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దెపురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## మామిడి:

- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును + 2.5 మి.లీ వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.




మామిడిలో తేనెమంచు పురుగు

## కోళ్ళు:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు టీకాలు వేయించాలి.
- కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లపై వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటి దానాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్
ఫోన్. నెం 040-24016901

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXII/42/2021**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 29.05.2021 (Saturday) TO 02.06.2021 (Wednesday)

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 36-43$^0$C and 22-30$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 35-43$^0$C and 21-30$^0$C respectively.

## Warning:

Thunderstorm accompanied with Lightening very likely to occur at isolated places over Telangana.

## Weather based Agromet Advisories

- In view of the thunderstorm activity and rainfall forecast during the next five days. Farmers are advised to
  - Cover the already harvested crop produce with tarpaulin to avoid post harvest losses.
  - Postpone the transportation of the crop produce to the markets.
- Don't take-up the sowing of rainfed crops by utilizing the pre-monsoon showers. By taking advantage of these rains land preparation may be taken up to sow the crops.
- Procure and keep ready the seed, fertilizers and pesticides for timely sowing of rainfed crops.
- Dig the pits for planting new orchards.

## Vegetables:

- If the incidence of sucking pests is noticed in vegetables. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.

## Mango:

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango. To control, spray Imidachloprid @ 0.3 ml + Neem oil @ 2.5 ml per liter of water.

 

Mango Hoppers

## Poultry:

- Prevailing weather conditions are congenial for the occurrence of Ranikhet disease in poultry. To prevent the diseases, vaccinate the birds.
- Protect the poultry birds by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**